తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం · సూర్యాపేట · యాద్రాద్రి భువనగిరి

ఆదివారం 28 సెప్టెంబర్ 2025 | పేజీలు : 8


## యూరియా సరఫరాను తనిఖీ




**హాలియా, సెప్టెంబర్ 27 జనంసాక్షి :** హాలియా మండలంలోని ప్రియాంక ఫర్టిలైజర్ షాపును మండల వ్యవసాయ అధికారి, ఏఈఓ, పోలీస్ సిబ్బందితో కలిసి యూరియా సరఫరాను శనివారం తనిఖీ చేశారు. ప్రియాంక ఫర్టిలైజర్స్ షాప్ కి ఈనెల 26న యూరియా రావడం జరిగింది. కాగా వ్యవసాయ శాఖకు సమాచారం అందించి అమ్మాలి కానీ సంబంధిత షాప్ శుక్రవారం రైతులకు అమ్ముకోవడం జరిగిందని.. ఇది పబ్లిక్ లో వైరల్ అయిపోగా ఈ విషయం పైన షాపును పూర్తిగా తనిఖీ చేసి వ్యవసాయ శాఖ కానీ, పోలీసు సిబ్బంది లేకుండా అమ్మడం వల్ల ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘన కిందికి వస్తుంది కాబట్టి సంబంధిత షాప్ లో ఉన్నటువంటి 47 బస్తాలు యూరియా స్టాక్ సీజ్ చేసి శోకాస్ నోటీస్ ఇచ్చి సీజ్ చేశారు. అలాగే పోలీసు వారికి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. మండలంలోని ప్రతి ఒక్క ఎరువుల షాప్ యజమానులు యూరియా అమ్మకాలు రాత్రులు చేయకూడదని ఒకవేళ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## హత్య ఘటన స్థలంను పరిశీలించిన ఎస్పీ నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని కేసారం రోడ్డులో శుక్రవారం రాత్రి జరిగిన హత్య ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ నరసింహ సంబంధిత అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి,హత్య సంఘటన వివరాలు గురించి డీఎస్పీ, సీఐలను అడిగి తెలుసుకున్నారు. ఆధారాలు సాక్ష్యాలు సేకరించి నిందితులను త్వరగా అరెస్టు చేయాలని ఆదేశించారు.పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఉంచి ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలని అన్నారు.ఇలాంటి చర్యలకు పాల్పడితే ఎంత వారైనా కఠినంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హంతకులను పట్టుకోవడానికి మూడు ప్రత్యేక టీమ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, టౌన్ సీఐ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, రూరల్ ఎస్ఐ బాలు నాయక్ ఉన్నారు.

## కమిటీ సమష్టి కృషితో సహకార సంఘం అభివృద్ధి

- పోచంపల్లిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అర్ధ వార్షిక సమావేశం
- సొంత నిధులతో పహారీ గోడ, గోదామును నిర్మించాం
- పిఎసిఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 27 (జనంసాక్షి):** పట్టణ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం అర్ధ వార్షిక మహాసభను చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రబీ సీజన్లో కాంటల ద్వారా మూడు లక్షల 60 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి, జిల్లాలో ప్రథమ స్థానాన్ని సాధించామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాల వద్ద నూతనంగా షెడ్లను నిర్మించి అన్ని విధాల సౌకర్యాలు కల్పించామని పేర్కొన్నారు. గత ఐదున్నర సంవత్సరాలుగా కమిటీ సమష్టి కృషితో సహకార సంఘాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువచ్చామని భూపాల్ రెడ్డి వివరించారు. సొంత నిధులతో రూ.50 లక్షల వ్యయంతో పహారీ గోడ గోదామును నిర్మించామని, ప్రతి రైతుకు సకాలంలో రుణాలు అందించి రైతుల అవసరాలను తీర్చామని తెలిపారు. తన పదవీకాలం పూర్తి సందర్భంగా సహకరించిన సభ్యులు, రైతులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సామమోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్ది అంజిరెడ్డి, కార్యదర్శి సద్దిపల్లి బాలరెడ్డి, డైరెక్టర్లు మద్ది చంద్రారెడ్డి, నల్ల కిష్టమ్మ, రామస్వామి చంద్రశేఖర్ రెడ్డి, సిద్ధగోని రాజ మల్లేష్ గౌడ్, మహిళ గణేష్, ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, కుసుకుంట్ల అలివేలు మంగ కొండల్ రెడ్డి, ఎడ్ల సహదేవ్, కంబాలపల్లి సత్తయ్య యాదవ్, గుర్రం నర్సిరెడ్డి, సిబ్బంది శ్రీధర్, నాని, ఇబ్రహీం, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## విజయదశమి శమీ పూజల్లో పాల్గొనాలని జగదీష్ రెడ్డి ఆహ్వానం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** అక్టోబర్ 2న విజయదశమి సందర్భంగా జరిగే శమీ పూజలో పాల్గొనాలని కోరుతూ మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డికి జిల్లా కేంద్రంలోని సంతోషిమాత దేవాలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఆహ్వాన పత్రికను అందించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో మున్సిపాలిటీ సహకారంతో శ్రీసంతోషిమాత దేవాలయం ఆధ్వర్యంలో శమీ పూజ కార్యక్రమంను ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు.క్యాంపు కార్యాలయంలో కలిసి వేడుకలలో పాల్గొనాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో దేవాలయం ప్రధాన కార్యదర్శి బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు, బెలిదే అశోక్, తాళ్లపల్లి రామయ్య, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం పాల్గొన్నారు.

## తెలంగాణకు కొండా లక్ష్మణ్ బాపూజీ ఒక స్ఫూర్తి

### కలెక్టర్ జితేష్ వి పాటిల్..

**బాపూజీ నిజమైన తెలంగాణ జాతిపిత : టిపిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోడుమూరు సత్యనారాయణ**



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 27 జనంసాక్షి :** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణా ఉద్యమ కారులని, స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని, అయనను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధుడుగా, తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. వారి సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. 1969వ సంవత్సరంలో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అండగా దీక్షను చేయడమే **మిగతా 2లో**







# ఖమ్మం యస్.బి.ఐ.టి. కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఖమ్మం, సెప్టెంబర్ 27 (జనంసాక్షి)**
ఖమ్మం యస్.బి.ఐ.టి. కళాశాల ఆవరణలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గుండాల కృష్ణ మట్టీడుతూ తెలంగాణా సాంప్రదాయానికి చిహ్నం బతుకమ్మ పండుగ అని అధ్యాపకులను, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలంగాణా ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా ఊరు వాడలలో బతుకమ్మ వేడుకులను నిర్వహిస్తామని, చిన్న పెద్ద తేడా లేకుండా రాష్ట్ర పండుగలా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వివిధ విభాగాల వారిగా సాంప్రదాయ వస్త్రాదారణ పోటీలు, బతుకమ్మలను పేర్చే పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.తెలంగాణా పూల పండుగగా పిలుచుకొనే బతుకమ్మ పండుగను విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం ఆనందదాయకంగా ఉందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. తొమ్మిది రోజులపాటు వివిధ పేర్లతో నిర్వహించే ఈ వేడుకలకు వివిధ ప్రాంతాలలో వివిధ కథలతో ముడిపడి ఉందని, చరిత్ర ఏదైనా వేడుకలను నిర్వహించడంలో శాస్త్రీయ కోణం కూడా లేకపోలేదని కళాశాల జాయింట్ సెక్రటరీ గుండాల కవిత తెలిపారు.భావితరాలు తమ తెలంగాణా సాంప్రదాయ మూలాలు మరిచిపోకుండా ఇటువంటి వేడుకలు దోహదపడతాయని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. టెక్నాలజీల వెంట పరిగెత్తె ఈ రోజులలో ఇటువంటి పండుగలు సాంప్రదాయాన్ని, విలువలను గుర్తు చేస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకలలో విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలతో హెూరెత్తించారు. తదనంతరం మహిళా అధ్యాపకులను బహుమతులతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, మహిళా అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## వెలువడిన గ్రామపంచాయతీ సర్పంచ్ రిజర్వేషన్ల జాబితా

**మునగాల, సెప్టెంబర్ 27(జనంసాక్షి):**
మండలం లోని 22 గ్రామపంచాయతీ సర్పంచ్ రిజర్వేషన్ల జాబితాను శనివారం ఎన్నికల అధి కారులు ప్రకటించారు. వివరాల్లోకివెళితే.. నేలమర్రి ఎస్సీ, ఈదులవాగుతండా జనరల్, మాదారం బీసీ, తాడువాయి బీసీ, విజయరాఘవాపురం బీసీ, రేపాల బీసీ, సీతానగరం ఎస్టీ, నరసింహులగూడెం బీసీ, జగన్నాధపురం బీసీ, కలకోవ జనరల్, మునగాల జనరల్, నారాయణగూడెం ఎస్సీ, కృష్ణానగర్ జనరల్, బరాఖత్ గూడెం బీసీ, గణపవరం బీసీ, తిమ్మారెడ్డి గూడెం ఎస్సీ, కొక్కిరేణి బీసీ, ముకుందా పురం ఎస్సీ, ఆకుపాముల జనరల్, కోదండ రామపురం జనరల్, నరసింహపురం జనరల్, వెంకట్రామాపురం ఎస్సీలుగా ప్రకటించారు.



## తెలంగాణకు కొండా లక్ష్మణ్ బాపూజీ ఒక స్ఫూర్తి

కాకుండా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన యోధుడు ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ తనకంటూ ఏమి లేకుండా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తన ఆస్తులు దానం చేసిన త్యాగశీలి అని చెప్పారు. ఆయన తుది శ్వాస వరకు తెలంగాణ రాష్ట్ర సాధనకు, బడగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల సేవలను గుర్తించి అనేక కార్యక్రమాలను అధికారికంగా జరపడం చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి పి. విజయలక్ష్మి, ఎస్సీ డెవలప్మెంట్ అధికారి ఏ.శ్రీలత, డీఎస్ఓ రుక్మిణి, బి.సి. సంఘ నాయకులు ఇమంది ఉదయ్ కుమార్, కొదుమూరి సత్యనారాయణ, గుమలాపురం సత్యనారయణ, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.





## బ్రహ్మారెడ్డి కి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయం

**బూర్గంపహాడ్ సెప్టెంబరు 27 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇటీవల మరణించిన సానికొమ్ము బ్రహ్మారెడ్డి సంస్మరణ సభకు శనివారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. బూర్గంపహాడ్ మండలం సారపాక ప్రగతి విద్యానికేతన్ కరస్పాండెంట్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి కాంస్య విగ్రహానికి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, ఇంగువ రమేష్, ఆర్ కె రమణారెడ్డి, ప్రగతి బుక్ షాప్ వెంకటేశ్వర రెడ్డి తదితరులు ఉన్నారు.

## చౌటుప్పల్ లో రామ్ రాజ్ కాటన్ షోరూంను ప్రారంభించిన పీఠాధిపతి నందగిరి స్వామి

**చౌటుప్పల్ సెప్టెంబర్ 27 (జనంసాక్షి)**
చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పక్కన రామ్ రాజ్ కాటన్ షోరూం ను శనివారం వేద భారతి పీఠం పీఠాధిపతి నందగిరి స్వామి చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రామ్ రాజ్ కాటన్ పరిశ్రమలు క్లాత్ పరిశ్రమల్లో ప్రత్యేకతను చాటుతున్నాయని అన్నారు. చౌటుప్పల్‌లో ప్రారంభమైన షోరూమ్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.



## పాపటపల్లి పంచాయతీకి కంప్యూటర్, ఉపకారణాలు అందజేత

**రఘునాథపాలెం, సెప్టెంబర్ 27 (జనంసాక్షి) :**
మండల పరిధి పాపటపల్లిలో దివంగత కొనకంచి వెంకటప్పయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పంచాయతీ కార్యాలయానికి కంప్యూటర్ వితరణ చేసారు. శనివారం పంచాయతీ కార్యాలయంలో 36 వేలు విలువ చేసే కంప్యూటర్, స్కానర్, ప్రింటర్, జిరాక్స్ ఉపకారణాలను కుటుంబ సభ్యులు బొడ్లపాటి సత్యనారాయణ, రమాదేవి, వంశీ లు కార్యదర్శి నాగరాజుకి అందచేశారు. ఈ కార్యక్రమంలా కొనకంచి రామచంద్రయ్య, చావా రామయ్య, నాగండ్ల భద్రయ్య, దుంపటి నగేష్, డా బాబు, చెన్నబో యి న సైదులు, కొనకంచి వెంకటేశ్వర్లు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. కంప్యూటర్ వితరణ పట్ల కొనకంచి వెంకటప్పయ్య కుటుంబ సభ్యుల ను గ్రామస్తులు అభినందించారు.



# కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు

**కల్లూరు సెప్టెంబర్ 27(జనంసాక్షి)**
స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి కల్లూరు మండలంలోని 23 గ్రామ పంచాయతీ సర్పంచులకు, 13 ఎంపీటీసీ స్థానాలకు అధికారులు శనివారం రిజర్వేషన్లు ఖరారు చేశారు. కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో అధికారులు వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియకు శ్రీకారం చుట్టి. లాటరీ పద్ధతిలో రిజర్వేషన్లను ఖరారు చేశారు. స్థానిక సంస్థలకు ఖరారు చేసిన రిజర్వేషన్లకు సంబంధించిన ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ కు పంపారు..కల్లూరు మండలంలోని 23 గ్రామ పంచాయతీల సర్పంచుల రిజర్వేషన్ వివరాలు గోకవరం ఎస్టి జనరల్ బత్తులపల్లి ఎస్టీ మహిళా లింగాల ఎస్సీ జనరల్ కొర్లగూడెం ఎస్సీ మహిళ చెన్నూరు ఎస్సీ జనరల్ నారాయణపురం ఎస్సీ జనరల్ పాయపూర్ ఎస్సీ జనరల్ వై యన్ పురం ఎస్సీ మహిళవెన్నవల్లి ఎస్సీ మహిళ ముచ్చవరం బీసీ మహిళవెంకటాపురం (టి) బీసీ మహిళపేరువంచ.బీసీ జనరల్ చిన్న కోరుకొండి



బీసీ జనరల్)ముగ్గు వెంకటాపురం బీసీ మహిళ మర్లపాడు బీసీ జనరల్ పెద్ద కోరుకొండి బీసీ మహిళ చంద్రుపట్ల బీసీ జనరల్ తెలగవరం బీసీ జనరల్ రఘునాథ్ బంజర జనరల్ మహిళ లక్ష్మీపురం జనరల్ మహిళ ఎర్రబోయినపల్లి జనరల్ మహిళ ఓబుల్ రావు బంజార్ జనరల్ మహిళ పోచవరం జనరల్ మహిళ గా రిజర్వేషన్లు ఖరారు చేశారు.కల్లూరు మండలం 13 ఎంపీటీసీల రిజర్వేషన్ వివరాలు ముచ్చవరం ఎంపీటీసీ ఎస్టీ జనరల్ చంద్రుపట్ల ఎస్సీ జనరల్ లింగాల ఎస్సీ మహిళా మర్లపాడు. ఎస్సీ జనరల్ నారాయణపురం ఎస్సీ మహిళ చెన్నూరు (1). బీసీ మహిళ చెన్నూరు (2). బీసీ జనరల చిన్న కోరుకొండి బీసీ జనరల్ తాళ్లూరు బీసీ జనరల్. పేరువంచ బీసీ మహిళ ఎర్రబోయినపల్లి ఓసి జనరల్ పెద్ద కోరుకొండి జనరల్ మహిళ బత్తులపల్లి ఓసి జనరల్ గా రిజర్వేషన్లు ఖరారు చేశారు.

# మద్యానికి బానిసై వ్యక్తి మృతి

**దమ్మపేట సెప్టెంబర్ 27 (జనంసాక్షి):**
దమ్మపేట మండలం చిన్న గొల్లగూడెం గ్రామానికి చెందిన చిమట ప్రసాద్ (45)కూలి,మద్యానికి బానిస అవటంతో అతని భార్య నాగమణి భర్త ప్రసాద్ ను మందలించింది.ఈ క్రమంలో మద్యం మత్తులో 24వ తేదీ పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో ఉండటంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో మెరుగైన వైద్యం కొరకు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఈరోజు మరణించినాడు.మృతుడు తమ్ముడు చిమట అయ్యప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.

# మహిళా కానిస్టేబుల్ పావని ఔదార్యం

## విద్యాధరి ఫౌండేషన్ కు రూ.10 వేలు విరాళం



**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 27 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం లోని విద్యాధరి ఫౌండేషన్ కు మహిళా కానిస్టేబుల్ రూ. 10 వేలు విరాళంగా అందజేశారు. బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ లో మహిళా కానిస్టేబుల్ గా పనిచేస్తున్న బి. పావని విద్యాధరి ఫౌండేషన్ అధ్యక్షులు బైరి రాజేష్ ఖన్నా కు శనివారం కొత్తగూడెంలో అందజేశారు. ఈ సందర్భంగా మహిళా కానిస్టేబుల్ పావని మాట్లాడుతూ విద్యాధరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతోమంది పేద లకు, మారుమూల ప్రాంత ఆదివాసీలకు, అనాధలకు ఉపయోగపడు తున్నాయన్నారు. తనవంతుగా సహాయ సహకారమందించే దానిలో భాగంగా రూ. 10000 విరాళం అందజేసినట్లు తెలిపారు. అనంతరం ఫౌండేషన్ అధ్యక్షులు రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిభ ఉండి ఉన్నత చదువులు చదువుకోలేని విద్యార్థినీ విద్యార్థులకు చేయూతను అందిస్తున్నామని తెలిపారు. దీంతోపాటుగా పేద ప్రజలకు, అనాధలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేదలకు, అనాధలకు ఫౌండేషన్ తరపున సహాయ సహకారాలు అందించాలనుకునే వారు ఫౌండేషన్ సభ్యులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాధరి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# గంజాయి కేసుల్లో ఇక ఆస్తుల జప్తు

## ప్రభుత్వ నిషేధిత గంజాయిని అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వారిని జైలుకు పంపించడమే కాక వారి యొక్క ఆస్తులను కూడా జప్తు చేయడం జరుగుతుంది



**పినపాక, సెప్టెంబర్ 27 (జనంసాక్షి):**
ఎవరైనా గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారిని జైలుకు పంపించడమే కాక వారి యొక్క ఆస్తులను కూడా జప్తు చేయడం జరుగుతుందని ఏడూళ్ళ బయ్యారం సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆ ప్రకారంగానే తేదీ: 29.06.2024 న ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్లో నమోదైన Cr.No.78/2024, U/s 8(c) r/w 20(b)(ii)(C), 27A, 29 of NDPS Act%-1985 కేసులో ముద్దాయిల మరియు వారి బంధువుల యొక్క ఆస్తులను ఫైనాన్షియల్ ఇన్వెస్టిగేషన్ లో భాగంగా వారి పేరు మీద ఉన్న ఒక ట్రాక్టర్,ఒక కారు,ఒక ఆటో, నాలుగు మోటార్ సైకిల్ లు , మూడు గృహాలను గుర్తించి గౌరవ చెన్నై కాంపిటెంట్ అథారిటీ వారికి పంపగా , వాటిలో నుంచి ఒక ట్రాక్టర్,ఒక కారు,ఒక ఆటో, నాలుగు మోటార్ సైకిల్ల కు సంబంధించి గౌరవ చెన్నై కాంపిటెంట్ అథారిటీ వారి ద్వారా ఫ్రీజింగ్ ఆర్డర్ తీసు కోవడం జరిగింది .వీటి విలువ మొత్తం సుమారు 23 లక్షలు కలదు.గౌరవ కోర్టు వారి ఉత్తర్వులతో ఇట్టి కేసులో ముద్దాయిలయిన నలుగురికి సంబంధించిన ఆస్తులను మరియు వారి బంధువుల ఆస్తులను ఫ్రీజింగ్ చేయడం జరిగిందని ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వ నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేసి సంపాదించిన ముద్దాయిల ఆస్తులను మరియు అట్టి డబ్బుతో వారి బంధువుల పేరు మీద కొనుగోలు చేసిన ఆస్తులను కూడా ఫ్రీజింగ్ చేయడం జరిగిందని వెల్లడించారు. కావున ఎవరయినా గంజాయి అక్రమ రవాణా, సరఫరా, అమ్మడం ,కొనడం చేస్తూ పట్టుబడిన, వారిని జైలుకు పంపించడమే కాక, తర్వాత గంజాయి ద్వారా సంపాదించిన వారి ఆస్తులను జప్తు చేయడం జరుగుతుందని ఏడూళ్ళ బయ్యారం సిఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

# అనారోగ్యంతో జహంగీర్ పాషా మృతి




**ఖమ్మం (జనంసాక్షి)** : 41 డివిజన్ కి చెందిన సయ్యద్ జహంగీర్ పాషా హృదయ సంబంధిత వ్యాధితో బాధపడుతు శనివారం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న డివిజన్ అధ్యక్షులు ఎండి అల్సాద్ భౌతిక్కయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అంత్యక్రియలు నిమిత్తం ఒక 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బూత్ ఇంచార్జిలు దార బాబు, ఎర్రబెల్లి నాగేశ్వరావు, పగిళ్లపల్లి శ్రీనివాస్, అంజాద్, వడ్రనపు శ్రీనివాస్, రాజేష్, జమీల్ తో పాటుగా డివిజన్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకగా బతుకమ్మ పండుగ



**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 27 (జనంసాక్షి):**
మండలం లోని ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో బతుకమ్మ పండుగను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ ఆడబిడ్డల ఆచార సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ పండుగలో అధ్యాపకులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక, పూలతో అలంకరించిన బతుకమ్మ ఆడబిడ్డల ఆరాధనకు, ఆనందానికి చిహ్నమని, ఈ పండుగ ప్రకృతిని, పూల అందాన్ని స్మరింపజేస్తుందని, విద్యార్థులు ఇలాంటి పండుగలను ఘనంగా జరుపుకోవడం చాలా ఆనందకరమని, సంప్రదాయాలను కొనసాగించడం ద్వారా మన సంస్కృతిని తరతరాలకు అందించవచ్చని తెలిపారు.
కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తుందని, పూలతో అలంకరించిన బతుకమ్మ ప్రకృతిని గౌరవించే మన సంప్రదాయానికి గుర్తు అని, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని, సాంప్రదాయ పాటలు, నృత్యాలతో కళాశాల వాతావరణాన్ని ఆనందోత్సాహాలతో నింపారు. ఇలాంటి పండుగలు విద్యార్థుల్లో సమాజం పట్ల అనుబంధాన్ని, సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని, బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించినందుకు అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లోకళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ ఐక్యూఏసీ కోఆర్డినేటర్, అధ్యాపకులు, కల్చరల్ ఇంచార్జ్, స్పోర్ట్స్ ఇన్చార్జ్, మరియు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెంపుడు జంతువుల కోసం ర్యాబిస్ వ్యాక్సిన్ క్యాంప్ : సరస్వతి

**మణుగూరు, సెప్టెంబర్ 27 (జనం సాక్షి):**



ప్రాణంగా పెంచుకునే పెంపుడు జంతువుల వల్ల మన ప్రాణాలకే ముప్పు రావచ్చని మణుగూరు మండల పశు వైద్యాధికారి ఎన్నమల్ల సరస్వతి అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పెంపుడు జంతువులకి ప్రపంచ ర్యాబిస్ దినోత్సవం సందర్భంగా మణుగూరు పశు వైద్యశాల నందు ప్రత్యేక క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పెంపుడు జంతువులకు ర్యాబిస్ వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి. ఈ వ్యాక్సిన్ పెంపుడు జంతువులకు అలాగే మనుషుల ప్రాణాలు రక్షించడానికి చాలా అవసరం. ఈ వ్యాక్సిన్ వేయటం వల్ల అటు పెంపుడు జంతువులకు ఇటు పెంచుతున్న పెంపకం దారులకు ఎలాంటి హాని జరగకుండా ఉంటుంది. ర్యాబిస్ ఒక ప్రాణాంతక వ్యాధి కుక్కలు, పిల్లులు, కోతులు కాటు లేదా గీటితే మనుషులకు వ్యాపిస్తుంది. ఒకసారి ర్యాబిస్ వైరస్ మనిషి శరీరానికి సోకితే చికిత్స ఉండదు.జంతు పెంపకం దారులు ఈ వ్యాక్సిన్ ను తమ తమ జంతువులకు వేయించుకోవాలని సూచించారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు మణుగూరు మండలం అశోక్ నగర్ లోని పశు వైద్యశాలలో వ్యాక్సిన్ క్యాంప్ నిర్వహించబడుతోంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శివ కోటా చారి కి వైద్య ఖర్చులు అందించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**కూసుమంచి, సెప్టెంబర్-27 (జనంసాక్షి) :**



మండలంలోని పాలేరు గ్రామానికి చెందిన పుసులూరి శివ కోటా చారి ఇటీవల కంటి శస్త్రసికిత్స జరిగినది. అట్టి విషయాన్ని తన ఆర్థిక పరిస్థితిని జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ తెలపగా గమనించిన సురేష్ పాలేరు గ్రామం వెళ్లి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి శివకోటాచారికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు ఆర్థిక సహాయం అందించిన భూక్య సురేష్ కి స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు శివ కోటా చారి ధన్యవాదాలు తెలిపారు పాలేరు నియోజకవర్గంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా నేను ఉన్నాను అని తన వంతు కర్తవ్యం గా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండదండగా ఉంటూ పార్టీ బలోపేతానికి పనిచేస్తున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ ని అభినందించారు.

# మున్సిపల్ క్వార్టర్స్ నోటీసులను వెనక్కి తీసుకోవాలి

### కార్పొరేషన్ ముందు సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా






**ఖమ్మం, (జనంసాక్షి):**
రేవతి సెంటర్ లో గత 60 సంవత్సరాలుగా నివాసం వున్న వారికి ఖాళీ చేయాలని ఇచ్చిన నోటీసులను వెంటనే వెనక్కి తీసుకోవాలి అని సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు క్వార్టర్స్ బాధితులు శనివారం ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు 60 సంవత్సరాలు క్రితం టౌన్ లో ప్రభుత్వ బిల్డింగ్ లను కట్టడానికి వచ్చిన దళిత పారిశుద్ధ కార్మికులకు నివాసం వుండటానికి ఈ మున్సిపల్ క్వార్టర్స్ కట్టారు అని తెలిపారు. కాలక్రమంలో దళిత మున్సిపల్ ఉద్యోగులకు ఇక్కడే నివాసం వుంటూ క్వార్టర్స్ కు మరమత్తులు చేసుకుంటూ గత 60 సంవత్సరాలు జీవనం సాగిస్తున్నారు అని తెలిపారు. నగరంలో చాలా చోట్ల వివిధ చోట్ల క్వార్టర్స్ లో వున్న వారికే ఆ క్వార్టర్స్ ను ప్రభుత్వం ఉచితంగా ఇచ్చింది అని తెలిపారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ సమీనా అఫ్రోజ్ చొరవతో ఈ క్వార్టర్స్ ను నమ్ముకుని ఉన్న దళిత మున్సిపల్ ఉద్యోగులకు ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆనాడు పాలకవర్గం తీర్మానం చేసింది అని తెలిపారు. కావున రిటైర్డ్ ఉద్యోగులకు, క్వార్టర్స్ లో వుంటున్న వారికి ఈ క్వార్టర్స్ ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంకట్ క్వార్టర్స్ ఖాళీ చేయాలని ఇచ్చిన నోటీసులను వెనక్కి తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ఈ సమస్యపై ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోడపట్ల సుదర్శన్, SK నాగులు మీరా, CH భద్రం, జె వెంకన్న బాబు, మల్లికార్జున్ రెడ్డి, గుమ్మడి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ఒకే ఈతలో రెండుదూడలకు జన్మనిచ్చిన పాడిగేద - అనందంలో రైతు

**పెనుబల్లి, సెప్టెంబర్ 27 (జనంసాక్షి):**
పెనుబల్లి మండలంలో ఆరుదైన వింత చోటు చేసుకుంది, పాడి గేద ఒకే ఈతలో రెండు దూడలకు జన్మ నిచ్చింది, పెనుబల్లి మండలం యడ్ల బంజర్ గ్రామంలో సుంకర సత్యనారాయణ, వెంకట నరసమ్మ అనే రైతు పాడి గేదెను సాదు కుంటున్నారు. ఆగేదసూడి మోపి శు క్రవారం రాత్రి ఈనింది ఒకే ఈతలో రెండు దూడలను ఈ నింది, రెండు దూడలు ఆరోగ్యంగా ఉండటం అందరిని ఆశ్చర్యపరిచింది, ఒక గేదె ఒకే ఈతలో రెండు దూడలకు ఈనడం గతంలో ఎప్పుడు చూడ లేదని, వినలేదని స్థానిక ప్రజలు అంటున్నారు, రెండు దూడలను ఈనడం వింతగా భావించి వాటిని చూసేందుకు స్థానిక గ్రామస్థులతో పాటు పక్క గ్రామాల నుండి వస్తున్నారు,ఒకే ఈతలో రెండు దూడలు పుట్టడంతో గేదె యజమానులు, వారి


కుటుంబ సభ్యులు అనందం వ్యక్తం చేస్తున్నారు.

# బతుకమ్మ పండుగ మహిళా శక్తికి ప్రతీక

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 27 (జనంసాక్షి):**
మండలం లోని స్థానిక పొన్నెకల్ శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన సాంప్రదాయ పండుగ బతుకమ్మను కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య, ప్రిన్సి పాల్ డాక్టర్ జై లక్ష్మీనారాయణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగ మహిళా శక్తికి ప్రతీక అని, పర్యావరణానికి మేలు చేసే పూలతో చేసే ఈ వేడుక ప్రకృతిని కాపాడే ప్రాముఖ్యతను తెలుపుతుంది అన్నారు. రాష్ట్ర ఆడబిడ్డల ఆరాధ్యదేవత అయిన గౌరి దేవిని పూలతో అలంకరించిన బతుకమ్మతో విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో పాటలు పాడుతూ, నృత్యాలతో ఉత్సాహంగా పాల్గొనడం మన సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనంగా ఉందని అన్నారు.కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక




అని,బతుకమ్మను వెయ్యేళ్లుగా తెలంగాణలో జరుపుకుంటున్నారని తెలిపారు.ఇది తెలంగాణ అస్తిత్వానికి చిహ్నంగా నిలిచిందని,బతుకమ్మ పండుగ ప్రకృతిని అరాధించే పెద్ద పండుగని ప్రకృతి ప్రసాదించిన వివిధ రకాల పూలతో బతుకమ్మను అలంకరించి, మహిళలు విద్యార్థినిలు సమూహంగా పాటలు పాడుతూ ఆడిపాడడం ద్వారా ఐక్యతను, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తుంది అని అన్నారు.కళాశాల సిబ్బంది, విద్యార్థులు కలిసి బతుకమ్మను ఆడుతూ పాటలు పాడి పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి,డాక్టర్ ప్రణతి,డాక్టర్ జ్యోతి, డీన్ అకాడమిక్స్ డాక్టర్ వి సుదర్శన్,ఎలక్ట్రానిక్స్ విభాగ అధిపతి డాక్టర్ రాజేష్,ఎలక్ట్రికల్ విభాగ అధిపతి సిహెచ్ కృష్ణ ప్రసాద్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ మరయు వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ చిరంజీవి, , శ్రీ కుమార్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### డాక్టర్ సంఘమిత్ర

**ఆళ్లపల్లి మండలం సెప్టెంబర్ 27.(జనంసాక్షి):**
మండల పరిధిలోని ప్రభుత్వ హాస్పిటల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సంఘమిత్ర మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాంగణాన్ని ఘనంగా ముస్తాబు చేసి డాక్టర్స్ ఆశా వర్కర్స్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు చేసుకోవడం ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు రంగురంగుల గునుగు పూలు తంగేడు పూలతో బతుకమ్మలను పేర్చి హాస్పిటల్ ప్రాంగణంలో ఆటపాటలతోని సంబరాలు చేసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్రే వంత్,హాస్పిటల్ సిబ్బంది ఆశా వర్కర్లు,ఏఎన్ఎం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికలకు రిజర్వేషన్ల కేటాయింపు ఖరారు

**15ఎంపిటిసి లు 30గ్రామ సర్పంచులు, 274వార్డులకు రిజర్వేషన్ లను విభజన ఖరారు చేసిన అధికారులు..**



ఆత్మకూర్ ఎస్ (జనంసాక్షి) : ఎట్టకేలకు స్థానిక సంస్థల ఎన్నికల కోసం రిజర్వేషన్ల ను శనివారం అధికారులు ఖరారు చేశారు. ఎంపిటిసి, జడ్పీటీసీ, ఎంపీపీ, గ్రామ సర్పంచుల తో పాటు వార్డు సభ్యుల రిజర్వేషన్ లను అధికారులు విభజన కేటాయింపులు చేశారు. 30 గ్రామ పంచాయతీలు, 15ఎంపిటిసి లు 274వార్డుల కు ప్రభుత్వం నూతనం గా ప్రవేశ పెట్టిన 42శాతం బీసీ రిజర్వేషన్ ను ఆధారం చేసుకుని రాజకీయ అఖిల పక్షాల నేతల సమక్షం లో కేటాయింపులు కరారు చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేకాధికారి శ్రీనివాస్ నాయక్, ఎంపీడీవో, తహసిల్దార్ ఆధ్వర్యంలో 274 వార్డుల రిజర్వేషన్ లు చేశారు. బీసీ వార్డులు 85, ఎస్సీ 43, ఎస్ టి 82,జనరల్ 64, గా కేటాయించి ఇందులో 33శాతం మహిళా రిజర్వేషన్ కోసం వార్డుల ను డ్రా పద్ధతుల్లో విభజించారు. మొత్తం 274 వార్డుల్లో 156 పురుషులు కాగా 118మహిళల కు కరారు చేశారు. వీటితో పాటు జిల్లా స్థాయిలో సర్పంచ్, ఎంపిటిసి ల రిజర్వేషన్లు కేటాయించారూ. 30గ్రామాల సర్పంచ్ కేటాయింపుల్లో ఎస్సీ 5, బీసీ లు 10, ఎస్టి లు 9, జనరల్ 6, గా కేటాయించారు. అదే విధంగా 15 ఎంపిటిసి స్థానాల కు బీసీ లు 6, ఎస్సీ లు 3, ఎస్టీ లు 2, జనరల్ 4, గా కేటాయించారు. ఇందులో ను 33శాతం మహిళల కు కేటాయించారు. మండల పరిషత్ అధ్యక్షులు గా బీసీ మహిళ జడ్పీటీసీ సభ్యుల గా కూడా బీసీ మహిళ గా కరారు చేశారు.

## నేరేడుచర్ల మండల సర్పంచుల , జడ్పిటిసి, ఎంపిటిసిల, రిజర్వేషన్ ఖరారు

నేరేడుచర్ల (జనంసాక్షి) :
మండలంలో 07 ఎంపీటీసీ స్థానాలకు,01 జడ్పిటిసి స్థానానికి , 19 గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్ ఇలా ఉన్నాయి. గ్రామాల వారిగా బక్కయ్య గూడెం (జనరల్), బోడల్ దీన్నే( బీసీ మహిళా) బూర్గుల తండా( ఎస్టీ జనరల్) చిల్లేపల్లి ( జనరల్ మహిళ) దాచారం (ఎస్సీ జనరల్) పత్తేపురం (బిసి మహిళా) జానలదిన్నె (ఎస్సీ మహిళ) కల్లూరు ( బీసీ మహిళ) కందుల వారి గూడెం ( బీసీ జనరల్) మేడారం( జనరల్) ముకుందాపురం (ఎస్సీ జనరల్) పెంచికల్ దీన్నే (ఎస్సీ జనరల్) పులగం బండా తండా (జనరల్) రోళ్ళవారి గూడెం( ఎస్టీ మహిళ) సోమారం (బీసీ జనరల్) వైకుంటపురం (ఎస్సీ మహిళ) యల్లారం (బిసి జనరల్) లాల్ లక్ష్మీ పురం (ఎస్సీ జనరల్)..ఖరారు అయ్యాయి. మండలంలో 01 జడ్పిటిసి స్థానం ( బిసి మహిళా), 07 ఎంపీటీసీ స్థానాలకు గాను పెంచికల్ దీన్నే (ఎస్సీ మహిళ) సోమారం (ఎస్సీ జనరల్) దిర్శించర్ల( బిసి మహిళా) దాచారం( బిసి జనరల్) కల్లూరు ( బీసీ జనరల్) చిల్లేపల్లి (జనరల్) మేడారం జనరల్ (మహిళ) ఖరారు అయినట్లు ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి తెలిపారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు హర్షణీయం



**చింతపల్లి, సెప్టెంబర్ 27 (జనంసాక్షి)**
చింతపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి బాబాసాహెబ్ అంబేద్కర్ కు నివాళులర్పించారు.. ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని కాన్సిరాం యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు తెలంగాణ మలి దశ ఉద్యమ నాయకులు భావండ్లపల్లి చెన్నయ్య, అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎర్ర జగన్, కమ్యూనిస్టు పార్టీ సహాయ సెక్రటరీ గుండ్లపల్లి ఇద్ది రాములు, మొగిలిమోని జంగయ్య ,ఏనుగుల వెంకటేష్ ,దామెర రామకృష్ణ, బిక్షం, కార్మిక సంఘం నాయకులు శెట్టి మల్ల సురేష్, ఎలిమినేట్ నరసింహ, నాగార్జున, యాచారం శీను, వింజమూరు నరసింహ, ఎర్ర రాకేష్, బుచ్చి రాములు, తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్ విద్యార్థులకు ఒకేషనల్ కోర్సుల్లో ఇంటర్నెట్ షిప్

**మునగాల, సెప్టెంబర్ 27(జనంసాక్షి):**
మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజి ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఒకేషనల్ ఎడ్యుకేషన్ కోర్సుల్లో ఇంటర్నషిప్ ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ బూర సైదయ్య గౌడ్ తెలిపారు. తెలంగాణ సమగ్ర శిక్ష ఆదేశాల మేరకు మల్టిమీడియా, ఎంటర్టైన్మెంట్, హెల్త్ కేర్ కోర్సుల్లో ఇంటర్నషిప్ స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోను, ఫోటో స్టూడియో లోను ఈ నెల 22 నుండి 1 అక్టోబర్ తేది వరకు ఇస్తున్నట్లు శనివారం తెలిపారు. మొత్తం 10 రోజులు 80 గంటలు ఉంటుందన్నారు. ఇంటర్ విద్యతోపాటు అదనంగా ఒకేషనల్ కోర్సులు చేస్తూ ఇంటర్నషిప్ పూర్తిచేసుకునే అవకాశం మోడల్ స్కూల్లో విద్యార్థులకు ఉందన్నారు. దీనివల్ల విద్యార్థులకు త్వరగా ఉద్యోగావకాశాలు వస్తాయాన్నారు. మానిటరింగ్ లో భాగంగా ఇంటర్నషిప్ చేస్తున్న విద్యార్థులను కలిసి వారికి తగు సూచనలు, సలహాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### గజ్జెల చెన్నారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ ఎం.సీ కోటిరెడ్డి



**గుర్రంపోడు సెప్టెంబర్ 27(జనంసాక్షి)** గుర్రంపోడు మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు గజ్జెల చెన్నారెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందిన తర్వాత హైదరాబాదులోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎం.సీ కోటిరెడ్డి శనివారం హైదరాబాదులోని గజ్జెల చెన్నారెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ గుర్రంపోడు మండల బీసీ సెల్ అధ్యక్షులు మల్లోజు నాగార్జునా చారి ఉన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల కు శంకుస్థాపన చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ వేణారెడ్డి మండల పరిధిలోనిఏపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రివర్యులు రామ్ రెడ్డి దామోదర్, సర్వోత్తమ్ రెడ్డి సూచనల మేరకు ఏపూరి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన పలు శంకుస్థాపనల కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కోప్పుల వేనారెడ్డి ,డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ దామిడి రమేష్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపనలు పూర్తి చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బుడుగ లింగయ్య ,బాబా,మోహన్,వెంకటేష్,మల్లయ్య,మల్లారెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు (ఎస్ ) (జనంసాక్షి)**

## స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రభుత్వం బీసీలకు 42 రిజర్వేషన్ అమలు చేయడం హర్షనీయం

**టి ఎస్ సి వి రాష్ట్ర అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి**



**భువనగిరి, సెప్టెంబర్ 27(జనంసాక్షి)**
తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ పోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది నరి స్వామి కురుమ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో 42% బీసీ రిజర్వేషన్ అమలు చేస్తామనడం దానికి అనుగుణంగా జీవో విడుదల చేయడం చాలా హర్షించదగ్గ విషయం ఈ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కి అభినందనలు తెలియజేశారు. ఈ రిజర్వేషన్ల అమలు అనేది మాలాంటి సామాజిక సంఘాలు ఉద్యమ సంఘాలు గత 20 సంవత్సరాలుగా పోరాటాల ఫలితమే అని తెలియజేస్తున్నామన్నారు.మా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక నుంచి అనేకమైనటువంటి బీసీ ఉద్యమాలు నిర్వహించడమే ఈ బీసీ రిజర్వేషన్ జీవో అమలు కావడం మా పాత్ర ఉన్నందుకు చాలా సంతోషకరమన్నారు. ఈ రిజర్వేషన్ ని రాష్ట్రంలోని ప్రతి బీసీ సోదరుడు ఉపయోగించుకొని సర్పంచి ఎంపీటీసీ జడ్పిటిసి జెడ్పీ చైర్మన్ ఎంపీపీ మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్ మొదలగు అనేకమైనటువంటి రాజ్యాధికార పదవులు పొందాలని ఆశిస్తున్నామని తెలియజేశారు.

## బీసీలకు 42 శాత రిజర్వేషన్లపై బీసీ సంఘాల హర్షం



**మునగాల, సెప్టెంబర్ 27(జనంసాక్షి):**
బీసీలకు స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్లు కేటాయిస్తూ జీవో నెంబర్ తొమ్మిదిని విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని బట్టి శనివారం బీసీ సంఘాల హర్షం ప్రకటించాయి. ఈ సందర్భంగా బీసీ సేన జాతీయ కార్యదర్శి డాక్టర్ నరాల రుక్మా రావు, బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ, బీసీ ఉద్యమ నేత రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య 40 సంవత్సరాలుగా బీసీ హక్కుల కోసం పోరాటం చేస్తూ స్థానిక సంస్థల రిజర్వేషన్లు కోసం హైకోర్టులో ఫీల్ దాఖలు చేసి హైకోర్టు కులగనన చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. బీసీ హక్కుల కోసం పోరాడారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం పట్ల బీసీ సంఘాల నాయకులు హర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అక్కినపల్లి ఉపేందర్, బడేటి సత్యం, మండవ లింగయ్య, హసేన్, హుజూర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఒరవడితో సామూహిక సీమంతం..!

## 50మంది మహిళలకి చీర,సారె తో వేడుక : ఎమ్మెల్యే బిఎల్ఆర్ దంపతుల ఔదార్యానికి మహిళల హర్షం





**మిర్యాలగూడ, సెప్టెంబర్ 27,(జనంసాక్షి):**
గర్భవతులైన ఆడపిల్లలకు పుట్టింటి వారు జరిపేది సాంప్రదాయ సీమంతం వేడుక... గర్భవతులు అంటే గర్భగుడిలో ఉన్న దేవతలతో సమానం అంటారు పెద్దలు... అలాంటి వారి దీవెనలు కావాలంటూ వినూత్నంగా నూతన ఒరవడి తో ఆలోచించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), మాధవి దంపతులు దేవి శరన్నవరాత్రులు కొనసాగుతున్న శుభవేళ శనివారం పట్టణంలోని ఎస్ వి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ వ్యాప్తంగా పలు మండలాలకు చెందిన గర్భిణీలకు సామూహిక సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల తన కుమారుడి వివాహం సందర్భంగా భారీ ఎత్తున ఫంక్షన్ ఏర్పాటు చేయాలని తలంచి, రైతుల కష్టాలను చూసి చలించి రెండు కోట్ల రూపాయలను రైతు సంక్షేమనిధి కి సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అందజేసిన విషయం విధితమే కాగా నూతన దంపతులైన తన కుమారుడు ప్రసన్నకుమార్,కోడలు వెన్నల కు మహిళల ఆశీర్వాదం కావాలని తలంచి సామూహిక సీమంతం కార్యక్రమాన్ని చేపట్టామని ఎమ్మెల్యే దంపతులు అన్నారు.
ఐసిడిఎస్ అధికారుల సమక్షంలో సాంప్రదాయ రీతిలో మహిళలకు సీమంతం కార్యక్రమం జరిపారు. అనంతరం సుమారు 2,000 మందికి విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు ఎమ్మెల్యే దంపతులు చేపట్టిన వినూత్న సీమంతం కార్యక్రమానికి హర్షం వ్యక్తం చేశారు. సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డి.ఎస్.పి.కె రాజశేఖర్ రాజులు మాట్లాడుతూ పేద ప్రజల కోసం చేపట్టే ఏ కార్యక్రమమైనా తన మార్క్ చూపేలా ఎమ్మెల్యే బిఎల్ఆర్ నిర్వహిస్తారని అన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్, మిర్యాలగూడ సిడిపిఓ రేఖల మమత, కృష్ణవేణి, పలు మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, శాగం జయలక్ష్మి, గాయం రజిత తదితరులు పాల్గొన్నారు.




# రేబిస్ వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం

## డాక్టర్ నరేష్ మామిడి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ప్రాణాంతకమైన రేబిస్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కేంద్రంలోని వెన్నెల హాస్పిటల్ జనరల్ అండ్ ఛాతి వైద్య నిపుణులు డాక్టర్ నరేష్ మామిడి అన్నారు. సెప్టెంబర్ 28న వరల్డ్ రేబిస్ డే సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలో వెన్నెల హాస్పిటల్ ఆధ్వర్యంలో రేబిస్ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధుల్లో అత్యంత ప్రమాకరమైన వ్యాధి రేబీస్ అన్నారు.వీధి, పెంపుడు కుక్కలకు రేబిస్ నిరోధక వ్యాక్సిన్ వేయించాలని పేర్కొన్నారు.కుక్కలు,ఇతర జంతువులు కొరికినా, గీరినా వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ప్రజలకు రేబిస్ నివారణ గురించి తెలిపేందుకే అవగాహనా ర్యాలీ నిర్వహించినట్లు చెప్పారు. పిల్లి, కోతి కరిచినా కూడా రేబిస్ వ్యాధి రావచ్చని నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు.పెంపుడు జంతువులతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెన్నెల ఆసుపత్రి డైరెక్టర్లు బయ్య నారాయణ యాదవ్, బయ్య దయాకర్ యాదవ్,సిబ్బంది నాగరాజు, రియాజ్, నజీర్, చైతన్య, పవన్, సాయి, మాధురి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడకు చేరిన జన చైతన్య బైక్ యాత్ర..

**కోదాడ, సెప్టెంబర్ 27 (జనంసాక్షి):**
యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూర్యాపేటకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ రాష్ట్రవ్యాప్తంగా వినూత్న ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన జనచైతన్య బైక్ యాత్ర 1000 కిలోమీటర్లు పర్యటించి శనివారం కోదాడకు చేరుకుంది. ఈ సందర్భంగా కోదాడ ప్రాంతంలోని రద్దీగా ఉండే పలు కూడాళ్లలో ద్విచక్ర వాహనంపై మైక్ పెట్టుకుని ప్రజలకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ముఖ్యంగా యువత గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా భవిష్యత్తుపై దృష్టి పెట్టి ఉన్నత విద్యలు అభ్యసించి తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశయాలను నెరవేర్చాలన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తూనే తాను సమాజాన్ని చైతన్య పరచడానికి తన వంతుగా సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా సెలవు దినాల్లో యువత సక్రమ మార్గంలో నడిచేందుకు మెరుగైన సమాజం నిర్మాణం కోసం తన వంతు కృషి చేస్తున్నట్టు తెలిపారు.





## ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

చింతపల్లి, సెప్టెంబర్ 27(జనం సాక్షి)
చింతపల్లి మండలంలోని మదనాపురం గేటు వద్ద శ్రీ బాలాజీ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు.. ఆయన మాట్లాడుతూ నాణ్యమైన పెట్రోల్, డీజిల్‌ను వినియోగదారులకు అందించాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఆసరాగా సీఎం రిలీఫ్ ఫండ్

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 27 (జనంసాక్షి):**
ఆపదలో ఉన్న పేదలకు ఆసరాగా సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగపడుతుందని హుజూర్ నగర్ 14వ వార్డ్ ఇంచార్జ్ కోలపూడి యోహాన్ అన్నారు. పట్టణంలోని 14 వ వార్డుకు చెందిన జడ కోటమ్మకు కొన్ని నెలల క్రితం గుండె ఆపరేషన్ జరిగినందున వారి కుటుంబానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ ఆదేశానుసారం, 14వ వార్డ్ ఇంచార్జ్ కోలపూడి యోహాన్, పెద్దారపు రామకృష్ణ, ఇందిరాల రాధా చేతుల మీదుగా బాధితురాలికి చెక్కును అందించారు. శనివారం ఈ సందర్భంగా కోలపూడి యోహాన్ మాట్లాడుతూ బాధితురాలు కోటమ్మ, దేవీ నవరాత్రుల మాల ధరించడంతో అక్కడనే చెక్కును అందజేశామన్నారు. ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 14వ వార్డులో 25 చెక్కులకు పైగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు బాధితులకు అందజేశామన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇతర ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందుతున్నందున ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దారపు రామకృష్ణ, ఇందిరాల రాధా, ముప్వ బాబు, వడ్లానపు అంజలి, సరస్వతి, నాగమణి, కోటేశ్వరి, లక్ష్మి , గౌస్య, చాందిని, రవళి, వెంకటలక్ష్మి, ఎంకమ్మ పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మాట్లాడారు.రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సూచన మేరకు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశామన్నారు.ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ కామారెడ్డిలో డిక్లరేషన్ లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తామన్న హామీని నెరవేర్చారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో తెచ్చి బీసీలకు సముచిత న్యాయం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని కొనియాడారు.రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని బీసీలు ఆదరించి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్,నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, పెద్దిరెడ్డి రాజా, బంటు చొక్కయ్య గౌడ్ వెలుగు వెంకన్న, మధు, అంజయ్య, ఉపేందర్, జ్యోతి కరుణాకర్, సోమన్న, కరుణాకర్ రెడ్డి, ధర్మ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

### కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను సాధించాలి



**కోదాడ, సెప్టెంబర్ 27 (జనంసాక్షి):** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను సాధించాలని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. శనివారం పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి సందర్భంగా కోదాడ పట్టణంలో ప్రధాన రహదారిపై ఉన్న ఆయన విగ్రహానికి అన్ని పార్టీల నాయకులు పద్మశాలి సేవా సంఘం సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు ,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన అలుపెరగని పోరాటం చేశారని ఆయన సేవలను కొనియాడారు. నేడు యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని వారు చూపిన బాటలో నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పైడిమరి సత్తిబాబు, కందుల కోటేశ్వరరావు, మేదర లలిత, సంగిశెట్టి గోపాల్, కొంగర నరసింహారావు, నక్క చంద్రం, గోలి నాగరాజు, పిండిప్రోలు శ్రీను, చిట్టిప్రోలు గిరిప్రసాద్,గొర్రె రాజేష్, నరేష్, వీరభద్రం, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువు మండల కేంద్రంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**మేళ్లచెరువు( జనంసాక్షి)**

సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో మేళ్లచెరువు మండల అధ్యక్షులు మిట్టకోలు సాయికుమార్, గ్రామ అధ్యక్షులు అవ్వరు.రాజు సమక్షంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు మిట్టకోలు సాయికుమార్ మాట్లాడుతూ 1947లో తెలంగాణలో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమాన్ని ముందుండి నడిపించారని, రజాకారుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడారని తెలంగాణకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు భద్రావతి బావనారుషి దేవాలయ చైర్మన్ సామిలేటి.రంగారావు మామిడి.కొండలు, జెల్లా.నారాయణ, చీదిరాల.ఎలమంద, మామిడి.నరేష్, దామెర్ల. అంజి, తదితరులు పాల్గొనారు.





## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**నేరేడుచర్ల(జనంసాక్షి) :**

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు తెలంగాణ ఉద్యమ కారుడు మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిల్లలమర్రి పుల్లారావు ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వరాష్ట్రం కోసం సర్వస్వం అర్పించిన త్యాగధనుడు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సామాజిక న్యాయం కోసం జీవితాంతం కృషి చేసిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు బొడ్డుపల్లి సుందరయ్య,చిలకరాజు శ్రీను, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెరుకుపల్లి నరసింహ, సంఘం నాయకులు రెబ్బ రమేష్,చిలివేరు శేఖర్,చిట్టిప్రోలు ఉపేందర్,నక్క శ్రీను,ఏలే శివ,యరమద సైదులు,కొండా రామకృష్ణా, నామ రవి, కనకయ్య, బత్తినీ శ్రీనివాస్,రావిరాల సత్యం,గంజి వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**హాలియా, సెప్టెంబర్ 27 జనంసాక్షి :**కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం హాలియా సెంటర్లో గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ లు హాజరై లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాలను సమర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కాకునూరి నారాయణ గౌడ్, నిడమానూరు మార్కెట్ కమిటీ అధ్యక్షులు అంకతి సత్యం, మిట్టపల్లి వాసులు, గౌని రాజా రమేష్ యాదవ్, కుందూరు రాజేందర్ రెడ్డి, జూపల్లి శ్రీనివాస్, రావుల రాంబాబు,వెంపటి శ్రీనివాస్, సభావాత్ పాండు నాయక్, చెరుపల్లి ముత్యాలు, ఉంగరాల శ్రీను , మహమ్మద్ మజారుద్దీన్ నకరే కంటి సైదులు ,గడ్డం రమణయ్య, నామని సుధాకర్, కోట నాగిరెడ్డి, గద్దె నాగరాజు, పొదిల కృష్ణ ఎస్కే అన్వర్, పోషం వెంకట్రెడ్డి, అలుగుల రమణారెడ్డి, వర్కాల శ్రీనివాస్ రెడ్డి, ఎడవల్లి సోమశేఖర్,సర్దార్ నాయక్, కందుల మదన్ రెడ్డి కొంగరి శ్రీనివాసు, గడ్డం కృష్ణయ్య, ఐటి పాముల శ్రీనివాస్, గడ్డం లింగయ్య, ముసిని యాదగిరి, వర్కాల సుధాకర్ రెడ్డి,దుండిగల్ నరసింహ, వట్టి కోటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**సూర్యాపేట ప్రతినిధి**

నిజాంనిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన నాయకులు,తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖులు కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితంను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని మున్సిపల్ కమిషనర్ సిహెచ్.హన్మంత రెడ్డి అన్నారు.శనివారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ తొలి దశ ఉద్యమ నేతకొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఈఈ ఎం.కిరణ్, డీఈ సత్యారావు, ఆర్వో కళ్యాణి,మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక రిజర్వేషన్లు ఖరారు

### చౌటుప్పల్ మండలంలో 12 ఎంపీటీసీ,25 గ్రామపంచాయతీల స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేసిన ఆర్డీఓ శేఖర్ రెడ్డి





**చౌటుప్పల్ సెప్టెంబర్ 27 (జనంసాక్షి)**

మండలం స్థానిక సంస్థల ఎన్నికల కోసం రిజర్వేషన్లను చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం అధికారులు ఖరారు చేశారు. మండలంలోని గ్రామ పంచాయతీల్లో వార్డుల నుంచి సర్పంచుల వరకు జనాభా ఆధారంగా రిజర్వేషన్లను నిర్ణయించారు. మహిళా రిజర్వేషన్లు డ్రా ద్వారా నిర్ణయించారు. చౌటుప్పల్ మండలంలోని వివిధ గ్రామాలలో ఎంపీటీసీల రిజర్వేషన్లను ఆర్డీవో శేఖర్ రెడ్డి ప్రకటించారు. దీనిలో భాగంగా డి నాగారం (ఎస్సీ జనరల్),చిన్న కొండూరు (ఎస్సీ మహిళ), ఆరెగూడెం బీసీ (జనరల్), పంతంగి బీసీ (జనరల్), దండు మల్కాపురం బీసీ (జనరల్), పెద్ద కొండూరు బిసి (మహిళా), తుప్రాన్ పెట (బిసి మహిళా), కోయల గూడెం (ఓసి జనరల్) నేలపట్ల (ఓసి జనరల్), పీపల్ పహాడ్ (ఓసీ జనరల్),జై కేసారం (ఓసి మహిళా), లింగోటం ఓసి (మహిళ ) గా రిజర్వేషన్ల ను ప్రకటించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల సర్పంచుల రిజర్వేషన్లను ఆర్డీవో ప్రకటిస్తూ.. అల్లాపురం (బీసీ జనరల్) , అంకిరెడ్డి గూడెం (జనరల్), ఆరెగూడెం (బిసి మహిళ) , చిన్న కొండూరు (బిసి మహిళ) , చింతలగూడెం (జనరల్) , డి నాగారం (బిసి మహిళ) , దామెర (ఎస్సీ మహిళ ) , ధర్మోజి గూడెం (ఎస్సీ జనరల్) , ఎల్లంబాయి( జనరల్ మహిళ) , గుండ్లబావి (బిసి జనరల్) , జై కేసారం (జనరల్ మహిళ) , కైతాపురం (బిసి మహిళ), కాట్రేవు (ఎస్సీ మహిళ) , కోయలగూడెం (జనరల్ మహిళ ), మల్కాపురం (బిసి మహిళ ), మందోల్లగూడెం (బిసి జనరల్) , మసీదు గూడెం (ఓసి జనరల్), నేలపట్ల (జనరల్ మహిళ) , పంతంగి (ఎస్సీ మహిళ), పెద్ద కొండూరు (బిసి మహిళ) , పీపల్ పహాడ్ (బిసి జనరల్) , ఎస్ లింగోటం( జనరల్), తూప్రాన్ పేట (జనరల్ మహిళ), ఎల్లగిరి (బీసీ మహిళ) ,ఎనగంటి తండా (ఎస్టీ జనరల్), రిజర్వేషన్లను ప్రకటించారు.అనంతరం గ్రామాలకు సంబంధించి వార్డుల రిజర్వేషన్లను చౌటుప్పల్ ఎంపీడీవో ప్రకటించారు. దీనికి ముందు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, చౌటుప్పల్ ఎంపీపీ (బీసీ మహిళ) గా, జడ్పీటిసి బీసీ (మహిళ)గా రిజర్వేషన్లను ప్రకటించారు.

## అన్ని వర్గాల ప్రజలు కుల నిర్మూలనకు ఉద్యమించాలి



### విద్య ద్వారానే సమాజ మార్పు సాధ్యం పగడాల శివ సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పట్టణ నాయకులు

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 27(జనం సాక్షి):**

స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు పూర్తైనా దళితులపై దాడులు, అత్యాచారాలు, హత్యలు, వివక్షత కొనసాగుతుండడం పాలకులకు ఏ మాత్రం సిగ్గు కలిగించడం లేదని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పట్టణ నాయకులు పగడాల శివ విమర్శించారు. మహాత్మా జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152వ వార్షికోత్సవం సందర్భంగా కుల నిర్మూలనపై భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ.. మనుషులుగా సమానత్వం, సహజీవనం అనే విలువలు దోపిడీ పాలక వర్గాలకు, భూస్వామ్య, మనువాద భావజాలం కలిగినవారికి ఇష్టముండవు అని, ఈ పరిస్థితుల్లో అన్ని కులాల్లోని అణచివేతకు, దోపిడీకి గురవుతున్న వారు సంఘటితమై సమరశీల పోరాటాలు చేయాల్సిందే అని పిలుపునిచ్చారు. జ్యోతిరావు పూలే దళితుల, వెనుకబడిన వర్గాల ఆర్థిక, సామాజిక, రాజకీయ అణచివేతలను చూసి విద్య ద్వారానే సమాజ మార్పు సాధ్యమని నమ్మారని, అందుకే తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పించి, ఆమెతో కలిసి కుల నిర్మూలనకు ఉద్యమించారని గుర్తుచేశారు. మహిళల విజ్ఞానవంతత సమాజ పురోభివృద్ధికి కీలకం అన్న భావనతో సావిత్రిబాయి పూలే మహిళలకు విద్యాబోధన ప్రారంభించారని వివరించారు. ఈ కార్యక్రమంలో పోతగల నర్సింహా, బాలయ్య, వెంకటమ్మ, మంజుల, మోష తదితరులు పాల్గొన్నారు.



# సంస్కృతి సాంప్రదాయాలకు విద్యార్థులు వారధిగా నిలవాలి

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వై.వి. దాసేశ్వర రావు



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 27(జనంసాక్షి):** మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రాంగణం శనివారం కళకళ లాడింది. బతుకమ్మ, ముందస్తు దసరా సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు సంప్రదాయ వస్త్ర ధారణలో పాల్గొని పండుగ సందడిని ఆస్వాదించారు. ఈ సందర్భంగా వర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ యెండ్లూరి వెంకట దాసేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణిస్తూనే మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు వారధిగా అందించాలని, పండుగల్లోని శాస్త్రీయతను, విశిష్టతను విద్యార్థులు తెలుసుకోవాలి. అందుకే వర్సిటీలో అన్ని పండుగలు, ముఖ్య కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తున్నాం అని అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఇన్‌టెరిమ్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుబ్బారావు మాట్లాడుతూ.. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికే మార్గదర్శకాలు. సంస్కారం, జ్ఞాన సంపదతోనే భారతీయులు ప్రపంచవ్యాప్తంగా గౌరవం పొందుతున్నారు. సంస్కార వంతులు జీవితంలో అద్భుతంగా రాణిస్తారు. అందుకే విద్యార్థులు ఏకాగ్రత, క్రమశిక్షణతో చదువులో ముందుకు సాగి ఉత్తమ పౌరులుగా ఎదగాలి అని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దాండియా, గర్బా, బతుకమ్మ డ్యాన్సులు, సంగీత వాయిద్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు, అధ్యాపకులు సంప్రదాయ దుస్తుల్లో మెరిసారు. ఉత్సవ వాతావరణంలో యూనివర్సిటీ మొత్తం హోరెత్తిపోయింది. ఈ కార్యక్రమంలో డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.







## చింతకాయల బాలయ్య చిత్ర పటానికి నివాళులర్పించిన నాయకులు

**వేములపల్లి, సెప్టెంబర్ 27(జనంసాక్షి):** వేములపల్లిమండలంఆమనగల్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల బాలయ్య ఇటీవల వృద్ధాప్యంతో మృతి చెందడం జరిగింది. శనివారం నిర్వహించిన బాలయ్య దశదినకర్మ కార్యక్రమంలో ఆమనగల్లు గ్రామంలోని శ్రీశ్రీశ్రీపార్వతిరామలింగేశ్వరస్వామి దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటే శ్వర్లు, మాజీ చైర్మన్ ఎలగపల్లి వెంకటేష్,ఐఎన్ టియుసి కార్య దర్శి బంటు చుక్కయ్యగౌడ్,మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ ఎలగపల్లి వెంకటేష్, తాజా మాజీ సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ – ప్రవీణ్, ఉప సర్పంచ్ కోల సైదులు, మాజీ ఎంపీటీసీ వల్లంపట్ల అబ్రహం, తదితరులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతోకలిసిబాలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుమారుడు ఆమనగల్లు మత్స్య సహకార సంఘం మాజీ చైర్మన్ చింతకాయల వీరేందర్ , కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు ఆమనగల్లు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి బాలయ్య ఎంతో కృషి చేశారని ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. బాలయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసాఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుముండ్ల కళ్యాణ్ యాదవ్ , మెరుగు జానీ, పెరుమాండ్ల రమేష్, మేక మాణిక్యం,నార్ల అజయ్, మేక దేవరాజు, టివిటి ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా మాతను దర్శించుకున్న పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి

**హాలియా, సెప్టెంబర్ 27 జనంసాక్షి :** హాలియా పట్టణం బస్టాండ్ ఆవరణ నందు శ్రీ ఫ్రెండ్స్ యూత్(బస్టాండ్) ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ లు దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,దుర్గామాత ఉత్సవ కమిటీ చైర్మన్ చవ్వాకుల రాజు,కమిటీ సభ్యులు వడ్డే సతీష్ రెడ్డి, గడ్డం సోము,రావులపాటి ఎల్లయ్య,ఏలకంటి బాలకృష్ణ,నవీన్ చారి,సైదులు, తదితరులు పాల్గొన్నారు.

**ఆరవ వార్డు బొడ్రాయి బజారు వద్ద..**

నల్గొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ ఆరో వార్డు బొడ్రాయి బజారు నందు నవగణపతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం ఆరవ రోజు కామాక్షి అమ్మవారికి నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ, మాజీ నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్ యాదవ్, ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు పాండు నాయక్, నిమ్మల జనార్దన్ రెడ్డి, వర్కల సుధాకర్ రెడ్డి , పొదిల కృష్ణ, కమిటీ సభ్యులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



### స్వాతంత్ర సమరయోధుడు షాహిద్ భగత్ సింగ్ కు

# భారతరత్న ప్రకటించాలి

## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లెమధుకృష్ణ



**చౌటుప్పల్ సెప్టెంబర్ 27(జనంసాక్షి)** షాహిద్ భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేస్తూ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ మాట్లాడుతూ అతి చిన్న వయసులో దేశ స్వతంత్రం కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడ లాడించి పరాయి దేశ పాలనను సహించని విప్లవ యోధుడు భగత్ సింగ్ అని అన్నారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పార్లమెంటుపై దాడి చేసి నల్ల దొరలకు వ్యతిరేకంగా పోరాడిన నిప్పు కనికం భగత్ సింగ్ అని అన్నారు. నేటి యువత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుఅవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు బోదాసు నరేష్, నాయకులు బోదాసు వెంకటేశం, పల్లె శివకుమార్ డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు పాలమాకుల రాకేష్ వనం విజయకుమార్, బొడిగె సైదులు,తుపాకుల సాయికుమార్,తలాటి రాజు, రుద్రగోని మధు, బోదాసు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## వ్యవసాయ మార్కెట్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

చౌటుప్పల్ సెప్టెంబర్ 27 (జనం సాక్షి ) చౌటుప్పల్ మార్కెట్ యార్డు లో శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య చేతుల మీదగా మార్కెట్ యార్డులో పనిచేసే కార్మికులైన హమాలీలు, దడవాయి, చాటవాల కు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయ మార్కెట్ కు వచ్చే రైతులకు సేవలు అందిస్తున్న కార్మికుల సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. వారికి దుస్తులు పంపిణీ చేయడం ఆనందాన్ని కలగజేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి, డైరెక్టర్లు మహమ్మద్ గౌస్ ఖాన్, చిమ్మల వెంకట్ రెడ్డి, సుర్వి వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ కార్యదర్శి రవీందర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తాం : ఎంపీ రఘువీర్

## హాలియాలో ఏటిసి సెంటర్‌ను ప్రారంభించిన ఎంపీ



**హాలియా జనంసాక్షి** గ్రామీణ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకే ప్రభుత్వం నూతనంగా ఏటిసి సెంటర్లను ఏర్పాటు చేసినట్లు నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. అనుముల ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో నూతనంగా నిర్మించిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని యువతకు అందించేందుకు తమ ప్రభుత్వం అధిక నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత నైపుణ్యం కలిగి ఉంటారని వీరిలో మరింత సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఏటిసి సెంటర్లు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో మరిని సాంకేతిక నైపుణ్య కేంద్రాలను ఏర్పాటు చేసి యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సాంకేతిక విద్యా కేంద్రాలను అభివృద్ధి పరుస్తున్నట్లు వివరించారు. కార్పొరేట్ సంస్థల్లో ఉపాధి పొందేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఏటీసీ సెంటర్ల ను ఏర్పాటుకు ప్రముఖ కార్పొరేట్ సంస్థ టాటా కంపెనీ ముందుకు రావడం అభినందనీయ మన్నారు. ఎటీసి కేంద్రాల్లో శిక్షణ కలిగిన అధ్యాపకులు అందుబాటులో ఉంటారని తెలిపారు. అనంతరం ఆయన అనుముల గ్రామం లో చెక్ డ్యామ్ ను పరిశీలించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ రామదుర్గా రెడ్డి పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్, పోషం వెంకట్ రెడ్డి , రాజేందర్ రెడ్డి,ఇరిగిపెద్దులు, కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్ నకరికంటి సైదులు, మజార్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

